నులిపురుగులను నివారిద్దాం..

అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి

జవహర్‌నగర్, జూన్ 13: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి 1 నుంచి 19 ఏండ్ల వయసు పిల్లలందరూ నులిపురుగుల మాత్రలు వేసుకోవాలని కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి సూచించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుష్మ ఆధ్వర్యంలో గురువారం మెడికల్ లెవల్ టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నులిపురుగుల నివారణ మాత్రలు చిన్నారుల శారీరక ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈనెల 20న నిర్వహించనున్న నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో ప్రభాకర్ యాదవ్, సందీప్, ఆరోగ్య విస్తరణాధికారి షౌకత్‌అలీ, విద్యాశాఖ, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి పురస్కారాలు

మేడ్చల్, జూన్ 13 : ఇంధన పొదుపు పాటించిన ఆర్టీసీ డ్రైవర్లు, బ్రేక్ డౌన్ కాకుండా బస్సులను మెయింటైన్ చేసిన మెకానిక్, శ్రామికులను గురువారం మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ సన్మానించారు. అదేవిధంగా ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు శాలువా, ప్రశంసాపత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్థ పరిరక్షణకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, సూపరింటెండెంట్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

వరద ముంపు తలెత్తకుండా చర్యలు

● మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మచ్చబొల్లారం కొత్త బస్తీ వద్ద నాలాను రైల్వే అధికారులతో కలిసి పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 13: వరద ముంపు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం మచ్చ బొల్లారం కొత్తబస్తీ వద్ద నాలాను రైల్వే అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తబస్తీ, జనప్రియకాలనీ రోడ్డు వద్ద రైల్వే కట్ట కింద నుంచి ప్రవహిస్తున్న నాలాలో వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు ఇండ్లు ముంపునకు గురవుతున్నాయన్నారు. రైల్వే శాఖ సహకారంతో ప్రస్తుతం ఉన్న నాలా వద్ద పెద్ద టన్నెల్ ఏర్పాటు చేసి ముగురు నీటితో పాటు వరద నీరు ప్రవహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించడంతో మరికొన్ని వారాల్లో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కొత్తబస్తీ వాసుల ఇబ్బందులను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో రైల్వే ఏడీఈ రవీంద్ర, సర్కిల్ ఈఈ శ్రీకాంతి, డీఈ కార్తీక్, ఏఈలు రవళి, రాధిక, వరుణ్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, ఢిల్లీ పరమేశ్, రాజేశ్‌ఖన్నా, రమేశ్, మల్లేశ్‌గౌడ్, పవన్, గిరి, శోభన్, వెంకటేశ్‌యాదవ్, సురేశ్, మహేశ్, జావిద్,హరిత పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలను కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నేరేడ్‌మెట్ : యాప్రాల్ కౌకూర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పుట్‌పాత్ ఆక్రమణలను, వీధిలైట్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలని, రోడ్లను వెడల్పు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆటా ఉత్సవాల్లో ఉప్పల్ నాయకులు

మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, జూన్ 13 : అమెరికాలోని అట్లాంటాలో జరుగుతున్న ఆటా 18వ వార్షికోత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు ఆయన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా ఐక్యంగా ఉండాలని, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలని కోరారు. ఆయన వెంట పలువురు నేతలు ఉన్నారు.

బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తాం..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పల్, జూన్ 13 : బక్రీద్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ మైనార్టీల శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు, ఖబరస్తాన్ అధ్యక్షుడు అబ్బుబాయ్ గురువారం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. నమాజ్ కోసం లైటింగ్, శ్మశానవాటిక పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండుగకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ప్రజాసంక్షేమానికి, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, మైనార్టీ నాయకులు మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

జీనోమ్ వ్యాలీని సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌లు

జీనోమ్ వ్యాలీలోని బయోలాజికల్ ఈని సందర్శించిన ట్రైనీ ఐపీఎస్‌ల బృందం

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 13 : తెలంగాణకు కేటాయించిన 2023 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐపీఎస్‌లు గురువారం శామీర్‌పేట మండలంలోని జీనోమ్ వ్యాలీని సందర్శించారు. శిక్షణలో భాగంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ ఆదేశాల మేరకు ట్రైనీ ఐపీఎస్‌లు జీనోమ్ వ్యాలీలోని బయోలాజికల్ ఇంజినీరింగ్ ఈ లిమిటెడ్ సెజ్ యూనిట్‌ను సందర్శించారు. అక్కడి శాస్త్రవేత్తలు వివిధ రకాల వ్యాక్సిన్ల తయారీ విధానాన్ని ట్రైనీ ఐపీఎస్‌లకు వివరించారు. ఇండియన్ మెడికల్ సైన్స్ ప్రమాణాలకనుగుణంగా న్యాణతతో కూడిన వ్యాక్సిన్లను సమాజానికి అందజేస్తున్న శాస్త్రవేత్తలను వారు అభినందించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌ను సందర్శించారు. వివిధ పాలన అంశాలను కలెక్టర్ గౌతమ్ వారికి వివరించారు. అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యను కలుసుకుని పలు విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారరెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి డాక్టర్ వెంకటశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో ట్రైనీ కలెక్టర్లు

రోగులకు సరైన సమయంలో చికిత్స అందించాలి

మల్లాపూర్, జూన్ 13: రోగులకు డాక్టర్లు సరైన సమయంలో చికిత్స అందించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి మాట్లాడారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యశాలలో మౌలిక వసతుల కల్పన, పారిశుధ్య సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్పొరేటర్‌కు వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మాధవి పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లో సమస్యలను పరిష్కరిస్తా..

కాప్రా-ఎల్లారెడ్డిగూడ రహదారిపై విద్యుత్ స్తంభాలను ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు, ఏఈ నరేందర్

కాప్రా, జూన్ 13 : డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ స్వర్ణరాజు తెలి పారు. గురువారం కాప్రా-ఎల్లారెడ్డి గూడ రహదారిపై ధాబా గార్డెన్స్ వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్తగా మంజూరైన నాలుగు స్తంభాలను ఏర్పాటు చేశారు. పను లను కార్పొరేటర్ పరిశీలించి మాట్లాడుతూ కాప్రా-ఎల్లారెడ్డి గూడ రహదారిపై పాత కల్వర్టును తొలగించి కొత్త బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు. రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌స్తంభాలు తొలగించి, కొత్తవి ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సహకరించిన జీహెచ్ఎంసీ, విద్యుత్ అధికారులకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నరేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిశోర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నాలాల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్

వాటర్ వర్క్స్ ఏఈ సందీప్‌తో సమావేశమైన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

చర్లపల్లి, జూన్ 13 : చర్లపల్లి డివిజన్‌లో నాలాలను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీలో వాటర్ వర్క్స్ ఏఈ సందీప్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నాలాలపై మూతలను ఏర్పాటు చేయాలని, శిథిలావస్థకు చెరుకున్న డ్రైనేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. వర్షాలతో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సర్కిల్ సిబ్బందితోపాటు నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వే

కీసరలో సర్వే విషయాలను పరిశీలిస్తున్న కీసర ఎంపీడీవో గ్యామా

కీసర, జూన్ 13 : మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించి ఇంటింటి సర్వే చేపడుతున్నామని కీసర ఎంపీడీఓ గ్యామా తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఇంటి యాజమానుల ఆధార్‌కార్డు అనుసంధానం చేస్తూ సర్వే చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అన్న విషయాలను అరా తీస్తున్నామన్నారు.

ప్రతి ఇంటికి తాగునీటిని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల్లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

తిరుమలనగర్ కాలనీవాసులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, జూన్ 13 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని కాలనీల్లో సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. గురువారం ఆయన తిరుమలనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. కాలనీల్లో సమస్యలు తలెత్తకుండా పనులను చేపట్టాలని కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బంది, జలమండలి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ స్రవంతి, జలమండలి మేనేజర్ వేణుగోపాల్, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, ఎస్ఎఫ్ఏ గోవర్ధన్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లేశ్‌గౌడ్, పి. అమరేంద్రబాబు, చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్‌నాయుడు, మురళీకృష్ణ, సత్యనారాయణ, శంకర్‌రావు, నాగిని, కృష్ణమోహన్, శశికళ, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, కరుణాకర్, శేఖర్‌గౌడ్, నిసార్ అహ్మద్‌గోరి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

సర్కారు భూమిలో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

జవహర్‌నగర్, జూన్ 13: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. కాప్రా తాసీల్దార్ ఆదేశాల మేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్వే నంబర్ 266లో గురువారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎలాంటి క్రయవిక్రయాలు జరుపరాదన్నారు. ఆర్ఐ వెంట సిబ్బంది ఖాసీరాం, రవి పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సుల (బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు, ఆరో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మొదటి, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 26 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలను www.osmania.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

డీడీఎంఎస్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 13: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ ఒకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్సు కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్ తదితర కోర్సుల్లో సర్టిఫికెట్ కోర్సును అందించనున్నట్లు పేర్కొన్నారు. డయాలసిస్ అసిస్టెంట్ కోర్సుకు కనీస అర్హత ఇంటర్మీడియట్, మిగిలిన కోర్సులకు కనీస అర్హత పదో తరగతి అని వివరించారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 8309037 134, 6305895867 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

యాగ్నిక పీఠం మండల సహాయ కార్యదర్శిగా హరీశ్ ఆచార్య

శామీర్‌పేట, జూన్ 13 : శ్రీరామానుజ యాగ్నిక పీఠం శామీర్‌పేట మండల కార్యదర్శిగా హరీశ్ ఆచార్య నియమితులయ్యారు. ఈ మేరకు పీఠం దక్షిణ భారత దేశ సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ తిరుమల మనోహరాచార్య గురువారం హరీశ్ ఆచార్యకు నియామకపత్రాన్ని అందజేశారు. కాగా హరీశ్ ఆచార్య ప్రస్తుతం శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలోని హనుమాన్ ఆలయ అర్చకులుగా పనిచేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

వెంకటేశ్వర్లు(ఫైల్)

జవహర్‌నగర్, జూన్ 13: జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి స్నేహితుడి వద్దకు వెళ్లి అదృశ్యమయ్యాడు. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా మండలం కేసీఆర్‌నగర్‌కు చెందిన పిల్లి వెంకటేశ్వర్లు(49) ప్రైవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ కుటుంబసభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో కళాశాలకు వెళ్లడం మానేసి వేరే ఉద్యోగం కోసం ప్రయత్నాలు కొనసాగించాడు. ఈనెల 12న ఉద్యోగం కోసం స్నేహితుడు పిలిచాడని వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. దీంతో వెంకటేశ్వర్లు ఆచూకీ కోసం అంతటా వెతికినప్పటికీ సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత

నేరేడ్‌మెట్, జూన్ 13: వినాయకనగర్ డివిజన్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు సాయి ముదిరాజ్ కుటుంబానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు చేయూతనందించారు. వినాయనగర్ చెందిన ఉద్యమకారుడు సాయి ముదిరాజ్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న శేఖర్‌గౌడ్, గుండా నిరంజన్, కృష్ణమూర్తి గౌడ్, గుండెబోయిన సాయియాదవ్ తదితరులు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి రూ.22వేల ఆర్థిక సాయం అందజేశారు. సాయి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి



శామీర్‌పేట, జూన్ 13 : కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని గురువారం అలియాబాద్ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ గ్రామ ప్రత్యేక అధికారి, తాసీల్దార్ యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రాజీవ్ రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం 12 ఎకరాలను ఓ వ్యక్తి కబ్జా చేశారని ఫిర్యాదు చేశారు. ఆ భూమిని నిరుపేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించాలని కోరారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి

● పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డి

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి

పీర్జాదిగూడ, జూన్ 13: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మేయర్ విద్యార్థులకు నోటుబుక్స్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 'మన ఊరు-మన బడి' కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, డిజిటల్ క్లాస్‌రూమ్స్, మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు కల్పించామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు హరిశంకర్‌రెడ్డి, అనంతరెడ్డి, బచ్చరాజు, హెచ్ఎం సత్యప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాల అందజేత

ఘట్‌కేసర్ : పోచారం ప్రభుత్వ పాఠశాలలో గురువారం కౌన్సిలర్ సామల శ్రీలతా బుచ్చిరెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అధికారులు,ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యతగా వడ్డించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామంతాపూర్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

పాఠ్యపుస్తకాల పంపిణీ

రామంతాపూర్ : రామంతాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్‌రావు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. కార్పొరేట్ స్కూల్ల ధీటుగా ఫలితాలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లత, సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాజిగిరి : మౌలాలిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మైనారిటీ విద్యార్థులకు ఉర్దూ మీడియం బుక్స్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రరెడ్డి

పోచారం పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను అందజేసిన కౌన్సిలర్ శ్రీలతాబుచ్చిరెడ్డి

గ్రామాల అభివృద్ధే లక్ష్యం..

శామీర్‌పేటలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు

శామీర్‌పేట, జూన్ 13 : గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎంపీపీ ఎల్లూభాయిబాబు తెలిపారు. శామీర్‌పేటలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ భూమి పూజ చేసి మాట్లాడారు. శామీర్‌పేటలో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుతో పాటు ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. రూ.8.30 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సాయిబాబా, కోఆప్షన్ సభ్యుడు ముజీబుద్దీన్, గ్రామ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, కార్యదర్శి మౌనిక, ఐలయ్యాయాదవ్, భూమిరెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL SENIOR CIVIL JUDGE COURT, MEDCHAL-MALKAJGIRI AT:MALKAJGIRI

O.S.No: 1094 OF 2022

Between:
Smt. S.Sujatha ....Plaintiff
And
P. Naresh &others ...Defendants
To
Smt.Krishna Kumari W/o: Late Durgesh A.V.Naidu, Age: 38 Years, occ: House Wife, R/o: HNo:11-6-682, Red Hills, Nampally, Hyd, Telangana-500004, Ph: 9963430720 ....(Defendant No:2)

Whereas the above named plaintiff has filed the above Suit for Declaration and Consequential Perpetual Injunction against you as Defendant No:2 and prayed the Hon'ble Court To declare the plaintiff as the absolute owner and possessor of the suit schedule property and to grant a Decree of Perpetual Permanent Injunction restraining the Defendant, his agents, henchmen, assignees, or anybody claiming through or under him from interfering with peaceful possession of the Plaintiff in and over the suit schedule property as a consequential relief Please take notice that the Hon'ble Court has directed to publish this notice, to enable you to appear before the Hon'ble 1st Additional Senior Civil Judge Court, Medchal-Malkajgiri At: Malkajgiri in the above suit as such this Hon'ble court pleased to post the above suit Dated: 19.06.2024 for your appearance Therefore you are hereby requested to appear before the Hon'ble 1st Additional Senior Civil Judge Court, Medchal-Malkajgiri At: Malkajgiri 10:30 AM on dated: 19.06.2024 in person or by pleader duly instructed to answer the claim, failing which the said suit will be heard and determined ex-parte.

(By order of the Court)
Sd/- **M/s. Aditya Law Firm, Laxmikantham, T. Vukkalkar Pawan T Vukkalkar**, Advocates
Cell: 9704829022

బీఏఎస్ఎల్పీ రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏఎస్ఎల్పీ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ